జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

బుధవారం | 22 | జనవరి | 2025 ◆ పేజీలు : 8



# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



*నిర్మల్ అర్బన్, జనవరి 21 (ప్రజాజ్యోతి)*

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలాని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి

మిగతా 2 లో...



# ప్రభుత్వ పథకాల అమలుకు అర్హులైన లబ్ధిదారులని ఎంపిక చేయాలి...

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

*ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజాజ్యోతి)*

ప్రభుత్వం పేదలకు అందించేం దుకు ప్రకటించిన సంక్షేమ పథ కాలను ఎలాంటి పైరవీలకు, అవకతవకాలకు అవకాశాలు ఇవ్వకుండా అర్హులైన లబ్ధిదా రులను ఎంపిక చేసి అందజే యాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ సూచించారు. ఈ సమాజంలో చిట్టా చివరి వరుసలో ఉన్న పెద వాళ్లకు మొదటి ప్రాధాన్యతగా వారికి సంక్షేమ పథకాలు అందాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యేపాయల్ శంకర్ అన్నారు.మంగళవారం రవీంద్రనగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమంగానే కేంద్ర ప్ర భుత్వం సాయమైనా, రాష్ట్ర ప్రభుత్వం సహాయమైనా అర్హులైన

మిగతా 2 లో...




జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

గ్రామాల్లో గ్రామసభల సందడి

అర్హుల జాబితాలో పేర్లు లేని వారిలో ఆందోళన

మారుమూల గ్రామంలో గ్రామ సభను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

## అర్హులైన వారందరికీ...

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 21, (ప్రజా జ్యోతి)*

ఆరుగులైన వారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తప్పకుండా అందుతాయని ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాలో పేర్లు లేని వారు తిరిగి మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చని వాటిని కూడా పరిగణలోకి తీసుకుం టామని ఆదిలాబాద్ జిల్లా కలె క్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం నుండి ప్రజా పా లన గ్రామసభలు ప్రారంభం అ య్యాయి.మొదటి రోజు మంగ ళవారం ఇంద్రవెల్లి మండలం స మ్మక్క గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా గ్రామసభ ప్రారంభిం చారు. అనంతరం ఇంద్రవెల్లి మండలం పిప్రి,ఉట్నూర్ మండలం ఉమ్రి లలో జరిగిన ప్రజా పాలన గ్రామసభల లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26 న రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లు కు సం బంధించి న సంక్షేమ పథకాల కు అర్హుల ఎంపిక కోసం నిర్వ హిస్తున్న ఈ గ్రామ సభలలో, వార్డు సభలలో ప్రదర్శనలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరా లు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురా వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.ఈ సందర్భంగా మొదటి రోజూ నిర్వహించిన ఇంద్రవెల్లి మం డలం సమ్మక్క ,

మిగతా 2 లో...

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

*నస్పూర్ కలెక్టరేట్, జనవరి 21 (ప్రజాజ్యోతి):*

జిల్లాలో ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్,

మిగతా 2 లో...

# బాధిత మహిళలకు మేమున్నాం అనే భరోసా కల్పించాలి...

మహిళా రక్షణ కు షీ టీమ్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం... మీ రక్షణ మా బాధ్యత

మంచిర్యాల డీసీపీ ఐపిఎస్ భాస్కర్



*మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 21 (ప్రజాజ్యోతి)*

రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని షీటీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ మరియు భరోసా సెంటర్ అధికారులు, సిబ్బంది తో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ డీసీపీ కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ...మంచిర్యాల జోన్ పరిధి షీటీమ్స్ ప్రధానంగా హాట్ స్పాట్స్ ను ప్రతి రోజు సందర్శించడం, స్కూల్స్ మరియు కళాశాలలో అదేవిధంగా ప్రధాన కూడళ్ల వద్ద మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమాలు మరియు మహిళా యువతలో ఉండే హాస్టల్స్ మరియు ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా

మిగతా 2 లో...

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి.



(మొదటి పేజీ తరువాయి...)

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలో మొత్తం 9127మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్ లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని పరీక్షలకు సన్నద్ధం చేయాలనీ సూచించారు. ప్రతి పాఠశాలలో ఈ నెల చివరి నాటికీ 10వ తరగతి సిలబస్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని, పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. అనంతరం పాఠశాలల వారిగా పదవ తరగతి విద్యార్థుల సంఖ్య, ఇప్పటివరకు పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవుతున్న వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓపి. రామారావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ లు పద్మ, సలోమి కరుణ, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు అర్హులైన లబ్ధిదారులని ఎంపిక చేయాలి




(మొదటి పేజీ తరువాయి...)

వారికి సంక్షేమ పథకాలు అందాలన్నారు. చాలామందికి చాలా అనుమానాలు ఉన్నాయని, కాంగ్రెస్ కు ఓటు వేస్తే బిజెపి ఎమ్మెల్యే గెలిచారని, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ఆ ఎమ్మెల్యే ఓడిపోయాడు అని, ప్రభుత్వం లేదని, ఆలోచనలు ఉన్నాయన్నారు. ఎన్నికల స మయంలో పార్టీలు, పార్టీల గు ర్తులు బిజెపి పార్టీ ఎమ్మెల్యే ఎ న్నికైన మాత్రానా బిజెపికి చెం దిన వారికే లబ్ధి చేకూరుతుందని అనుకోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లకి లబ్ధి జర గాలంటే కుదరదని, ఈ సమా జంలో అత్యంత పేదరికంలో ఉన్న వారికి మొదటగా ప్రాధాన్యం ఇచ్చి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ప్రభు త్వం ఏర్పడిన తర్వాత అది పార్టీ ప్రభుత్వం కాదు అని, ప్ర భుత్వం అనేది ప్రజలదని, ప్రజలతోనే ఎన్నుకున్నటువంటి ప్ర భుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నంత మాత్రాన బిజెపి బిజెపి వల్లది కాదన్నారు. ఎవరైతే లబ్ధిదారు దరఖా స్తు చేసుకుంటారో నాకు ఇళ్లు ఇప్పించండి రూ. 50 వేలు ఇస్తాను అటువంటి ఆలోచన ఈ లబ్ధిదారికి రావద్దు అన్నారు. ఈ ఆలోచన విరమించుకోవా లన్నారు. ప్రజలు ఎన్నో సంవ త్సరాల నుంచి కష్టపడితే ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. రేషన్ కార్డు గా వచ్చు, ఇందిర మ్మ ఇల్లే కావచ్చు, మీగత పథకాలే కావచ్చు అర్హులైన ల బ్ధిదారులను, పేదవాళ్లకు గు ర్తించాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, మున్సిపల్ కమిషనర్ రా జు, నాయకులులాలామున్నా, జోగు రవి తదితరులు పాల్గొ న్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామసభలు





(మొదటి పేజీ తరువాయి...)

పీప్రి , ఉట్నూ ర్ మండలం ఉమ్రిలలో ఏర్పా టు చేసిన గ్రామసభల కు జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సమ్మక్క గ్రామస్తులు మేళ తాళాలతో సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా జిల్లా కలెక్టర్ కి స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభు త్వం ఈ నెల 26 నుండి ప్రతి ష్ఠాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలు అమ లు నిరంతర ప్రక్రియగా కొన సాగుతుందని, ఈ నెల 26నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డు లు, ఇందిరమ్మ ఆత్మీయ భరో సా పథకాల గురించి గ్రామస్తు లకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేం దుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యం గా సాగుకు యోగ్య మైన భూములను , పంటలు సాగు చేస్తు న్న ప్రతి రైతుకు ప్రభుత్వం రై తు భరోసా పథకం కింద ఎకరా నికి 12 వేల రూపాయల చొ ప్పున పెట్టుబడి సాయం అం దిస్తుందని తెలిపారు. అదేవి ధంగా సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందిం చడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023– 24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చే సిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరి పి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను గుర్తిం చడం జరిగిందనీ తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో ప్రత్యేక అధి కారి చదివి వినిపించారు. ఎ లాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది. ఆయా పథకాల కిం ద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరిం చారు. రేష న్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథ కాల కోసం అర్హత కలిగిన వా రు ఎప్పుడైనా దరఖాస్తు చేసు కోవచ్చని ఈ సందర్భంగా కలె క్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్ర తి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరు గుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపో హలకు గురి కావాల్సిన అవ సరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అంద జేయవచ్చని, వీలు పడని వా రు ఈ నెల 26 తరువాత ఎ ప్పుడైనా మండల కార్యాల యాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత ప త్రాలను జాత చేస్తూ దరఖాస్తు లు చేసుకోవచ్చని సూచించా రు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పని సరిగా పరిశీలించి, అ ర్హులందరికీ సంక్షేమ పథకాల ను అందించడం జరుగుతుంద నీ అన్నారు. గ్రామ సభలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ప్రత్యేకాధికారులు, వ్యవసాయ అధికారులు, గ్రామ పటేల్ లు, పంచాయితి సెక్రటరీ, ఎంపీఓ, గ్రామ ప్రజలు పా ల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)



జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారి జాబితా సిద్దం చేయాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వ్యవసాయ–ఉద్యానవన, గ్రామీణ నీటి సరఫరా–మిషన్ భగీరథ, అటవీ, విద్య, బ్యాంకింగ్, పశువైద్య శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి సాధించిన ప్రగతి వివరాలతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని, ప్రసంగ ప్రతి, దేశభక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతరత్రా అన్ని కార్యక్రమాల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పురపాలక సంఘాల అధికారులు వేడుకలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, పుష్పగుచ్ఛాలు, వేదిక తయారీ, టెంట్ , కుర్చీలు, సౌండ్ సిస్టమ్, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళలకు మేమున్నాం అనే భరోసా కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలి అదేవిధంగా అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలి. భరోస కేంద్రాలలో బాధిత మహిళ లేదా బాలికకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు అండగా పోలీస్ ఉందనే మనోధైర్యాన్ని కల్పించాలి. భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికల కు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, వారి విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలి. మహిళ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయినటువంటి కేసులలో, ఫ్యామిలీ కౌన్సిలింగ్ కు వచ్చేటువంటి కేసులలో భార్య భర్తల మధ్య గొడవలు సమస్యలు ఉన్నట్లయితే విడిపోవడంతో జరిగే అనర్థాలను వివరించాలని సర్దుకుపోతేనే సంసారం సాఫీగా సాగుతుందని నచ్చ చెప్పాలని, చిన్న సమస్యలకే తొందరపడి వీడి పోవద్దని కోర్టుల చుట్టూ తిరుగుతూ అన్ని విధాలా నష్టపోతున్నారని, భార్యాభర్తలిద్దరూ ఒకరికొకరు అర్థం చేసుకుంటే జీవితం బాగుంటుంది అని కౌన్సిలింగ్ నిర్వహించి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మైలా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీటీం ఇన్చార్జి మహిళా ఎస్సై హైమ, భరోసా సెంటర్ సిబ్బంది మరియు షీటీం సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తాం**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



*నిర్మల్ అర్బన్ జనవరి 21 (ప్రజాజ్యోతి )*

సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని నాయిడివాడ, నిర్మల్ గ్రామీణ మండలం న్యూపోచంపాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు, గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో రత్నాకళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, తహసిల్దార్లు రాజు, సంతోష్, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాధించాలనే సంకల్పం ఉంటే.. అన్ని సాధ్యమే

**–విద్య వల్ల విజ్ఞానం పెంపొందుతుంది**

**–చదువు వల్ల సమాజానికి సంస్కారవంతమైన ఉత్తమ పౌరులుగా**

**–సంకల్పం ముందు సవాళ్లు సమస్యలు సాగిలపడతాయి**

**–విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలి**

**–బాగా చదివితే బంగారు భవిష్యత్తుకు బాటలు**

**–తెలివికి మార్కులు కొలమానం కావు**

**–వరాహి హెల్పింగ్ హ్యాండ్ సేవలు బేష్**

**–అలుపెరుగని పోరాటంతో గెలుపు ముంగిట**

**–ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

*బోథ్, జనవరి 21 (ప్రజా జ్యోతి )*




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం వారాహి హెల్పింగ్ హాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాలల విద్యార్థులకు పరీక్షలు డ్రగ్స్ సైబర్ క్రైమ్ మానసిక ఒత్తిడి ల పైన పలువురు విద్యావేత్తలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ముందుగా తన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటు దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం శ్రమించే తత్వంతో విజయాలను సాధించవచ్చు అని తన జీవితాన్ని ఉదాహరణగా తెలియజేశారు. అలాగే విద్య వల్ల విజ్ఞానం పెంపొందుతుందని, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలని చెప్పారు. తెలివికి మార్కులు కోలమానం కావని, సంకల్పం ముందు సవాళ్లు సమస్యలు సాగిలాపడతాయని తెలిపారు. ముఖ్యంగా సంస్కారవంతమైన చదువు వల్ల ఉత్తమ పౌరులుగా సమాజంలో గుర్తింపబడతారని ప్రతిష్ట శిఖరం వలే పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డి.ఎస్.పి హబీబుల్లా, సర్కిల్ ఇన్స్పెక్టర్, విమెన్ పోలీస్ స్టేషన్ శ్రీనివాస్ యాదవ్ మోటివేషన్ స్పీకర్వేణు , రంగినేని పవన్, రిమ్స్ సైకియాట్రిస్ట్ డాక్టర్ ఓం ప్రకాష్, పోటీపరీక్షల నిపుణులు పురుషోత్తం రెడ్డి, రమణ గౌడ్, వారాహి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సభ్యులు శిరీష్, బండి ప్రవీణ్, మహేష్, నిఖిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

*నార్నూర్ జనవరి 21(ప్రజా జ్యోతి )*



రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాదవ్ ప్రభావతి కుమారుడు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందదంతో విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ ,పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క మరియు సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రాఘాడ సానుభూతిని తెలియజేశారు. మనోధైర్యంతో ఉండలని అన్నారు. వారి వెంట జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, తెలంగాణ చైర్మన్ రాథోడ్ శేసేరావ్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, వైస్ చైర్మన్ మారుతీ, పంచాయతీ రాజ్ DE ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవురావ్ లోఖండే, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, డైరెక్టర్ కాంతారావు, జాదవ్ శ్రీనివాస్, జాకూరుల్ల ఖాన్, గోవింద్, రాథోడ్ దాత్తరాం, సోషల్ మీడియా కన్వీనర్ రాథోడ్ కార్తీక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నసీర్, యువ నాయకుడు మహమ్మద్, ముబషీర్, జకీర్ తదితరులు ఉన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన కంది శ్రీనివాస రెడ్డి

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 21, (ప్రజా జ్యోతి )*



ఇటీవల నార్నూర్ మండలం మాలేపూర్ ఘాట్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఐచర్ వాహనం బోల్తా పడిన ఘటనలో గాయపడి రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట రిమ్స్ డైరక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్, కాంగ్రెస్ నాయకులు అల్చెట్టి నాగన్న, శ్రావణ్ నాయక్, డేరా కృష్ణారెడ్డి, ఎంఏ షకీల్, ఎంఏ కయ్యూమ్, ఎల్మరామ్ రెడ్డి, మొహమ్మద్ రఫీక్ తదితరులున్నారు.

## మానవత్వం చాటిన పోలీస్, భరోసా సిబ్బంది



*నిర్మల్ అర్బన్ జనవరి 21 (ప్రజాజ్యోతి )*

మంగళవారం నిర్మల్ బస్టాండ్ లో మతి స్థిమితంలేని ఓ స్త్రీ ఒంటిపై దుస్తులు కూడా లేకుండా తిరుగుతూ ఉన్నారని సమాచారం అందిన వెంటనే అదే పరిసర ప్రాంతాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా భరోసా ఇన్చార్జి మహిళా ఎస్సై సుమంజలికి సమాచారం ఇవ్వగా వెంటనే భరోసా, షిటీం సిబ్బంది స్పందించి ఆ మహిళని బస్టాండు వద్ద నుండి వెతకగా చైన్ గేట్ వద్ద కలిసి ఆమెకి బట్టలు కొనిచ్చి మానవత్వం చాటుకున్నారు. ఆ తరువాత సఖి సెంటర్ వారికి అప్పగించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఐపిఎస్ భరోసా టీం ఇన్చార్జి ఎస్ఐ సుమాంజలి, షి టీం రాధిక, రజిత, భరోసా ఏఎన్ఎం స్వప్న, కౌన్సిలర్ జ్యోతి లను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

*కడెం, జనవరి 21 (ప్రజా జ్యోతి ):*



ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలంలోని పాండవపూర్ గ్రామానికి చెందిన మల్లపేల్లి భూమన్న, అనే వ్యక్తి గత 19న ఎక్సల్ వాహనంపై ఉట్నూర్ సాలేవడకు వెళ్తుండగా మార్గం మధ్యలోని ఉడుంపూర్ వద్దనున్న స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో తీవ్ర గాయాలైన భూమన్నను, కుటుంబీకులు నిర్మల్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తుండగా చికిత్స పొందుతూ భూమన్న మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. మృతుని తల్లి రాజవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పథకాల జాభితాలో పేర్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు

*కడెం, జనవరి 21 (ప్రజా జ్యోతి ):*




ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా ప్రభుత్వ పథకాల ఎంపిక గ్రామసభల ద్వారానే జరుగుతుందని, డిఆర్డిఓ పిడి విజయ లక్ష్మి తెలిపారు. మంగళవారం కడెం మండలం లోని పాండవపూర్ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆర్హుల ఎంపిక గ్రామసభ కార్యక్రమానికి పిడి విజయ లక్ష్మి, హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నూతన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రజల వద్దే గ్రామసభల ద్వారే జరుగుతుందన్నారు. ప్రజలు సమన్వయం పాటించి అర్హులుగా ఉండి పథకాలలో పేర్లురానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని దాన్ని కూడా పరిశీలనలోకి తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కడెం తహసిల్దార్ సుజాత రెడ్డి, ఎంపీడీవో అరుణ, ఏవో దినేష్, ఏపిఓ జయదేవ్ మండల పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఐజిపిగా విక్రమ్ జిత్ దుగ్గల్ ఐపిఎస్

**నూతన ఐజిపికి ఆదిలాబాద్ తో అనుబంధం**

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 21, (ప్రజా జ్యోతి )*



నూతనంగా ఐజిపిగా పదోన్నతి పొందిన విక్రమ్ జిత్ దుగ్గల్ ఐపిఎస్ కు ఆదిలాబాద్ తో ఎంతో అనుబంధం ఉంది. సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ డిల్లీ లో క్యాబినెట్ సెక్రెటరీ డిఐజి ర్యాంకులో ఉన్న విక్రమ్ జిత్ దుగ్గల్ ఐపీఎస్ మంగళవారం ఐజిపిగా పదోన్నతి పొందారు. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా, 27-05-2016 నుండి 11-10-2016 వరకు బాధ్యతలను నిర్వహించి, తదుపరి రామగుండం కమీషనర్ గా బదిలీ అయి సంవత్సరం పాటు విధులను నిర్వర్తించి అక్కడి నుండి కేంద్ర సర్వీసులకు బదిలీ అయ్యారు.

## దీక్ష భూమిలో అభివృద్ధి పనులకు భూమిపూజ



*నార్నూర్ జనవరి 21(ప్రజా జ్యోతి )*

నార్నూర్ మండలంలోని కొత్తపల్లి(H) లోని బంజారాల దీక్ష భూమి వద్ద శ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్ సమక్షంలో ప్రభుత్వం మంజూరు చేసిన 24 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ , పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క మరియు సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ భూమి పూజ చేశారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక నిధులను విడుదల చేసిందని అన్నారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం, DNT తెలంగాణ చైర్మన్ రాథోడ్ శేసేరావ్, పంచాయతీ రాజ్ DE ధర్మేందర్ ఆడే, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవురావ్ లోఖండే, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, రాథోడ్ దత్తరం, దుర్గే కాంతారావు, మాజీ సర్పంచ్ దిగంబర్, జాకూరుల్లా ఖాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నసీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముబషీర్, యువ నాయకుడు, ఉపాధ్యక్షుడు మహమ్మద్, జకీర్, గోవింద్, శ్యామ్ సుందర్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ మంత్రి జోగు రామన్న



*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 21, (ప్రజా జ్యోతి )*

నార్నూర్ ఐచర్ ప్రమాదంలో గాయాల పాలైన ఆదివాసి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న విజ్ఞప్తి చేశారు. దినస్థితిలో ఉన్న వారి కుటుంబాలకు రేషన్ సర్కులను సైతం అందించాలని సీతక్క ఆదిశగా దృష్టిగా ఆలోచన చేయాలని మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులను మాజీ మంత్రి జోగు రామన్న రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ తో ని కలిసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ అధైర్య పడవద్దని దేవుడి దయవల్ల స్వల్ప గాయాలతో బయటపడ్డారని తెలిపారు. చనిపోయిన కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. బిఆర్ ఎస్ పార్టీ నాయకులు యూనిస్ అక్బాని, విజ్జ గిరి నారాయణ, పరమేశ్వర్, బట్టు సతీష్, మర్స్ కొల బాపూరావు, అల్లంకొండ అశోక్, దేవదాస్, ఉగ్గేవిట్టల్, ఆత్రం వెంకట్, చెన్నై సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓ భస్మాసుర హస్తం పార్టీ

### హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం

### మాజీ మంత్రి జోగు రామన్న

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 21, (ప్రజా జ్యోతి )*



కాంగ్రెస్ అంటే అభయ హస్తం కాదు, ప్రజలపై మోపిన ఓ భస్మాసురహస్తం పార్టీ అని, గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కుతోందని మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజమెత్తారు. మెదట రైతుల ఆత్మహత్యల పై బీఆర్ఎస్ అధ్యాయన కమిటీలో సభ్యుడిగా జోగు రామన్న ను నియమించడం పట్ల బిఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం మంగళవారం బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై పలు ఘాటు విమర్శలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కట్ ఆఫ్ ల ప్రభుత్వంగా పేరు గాంచిందని, ఇచ్చిన హామీలకు కటాఫ్ తేదీలు ప్రకటిస్తూ కాలయాపన చేస్తోందన్నారు. మహిళలకు ఫ్రీ బస్ తప్ప ఇచ్చిన హామీలను ఎక్కడ అమలు చేయలేదని, అందులోనూ బస్సు నడిపే సౌ కర్యం ఉన్నప్పటికీ 25 శాతం గ్రామాలకు మాత్రమే బస్సులు నడుపుతున్నారని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద 2 లక్షల 4 వేల మంది జిల్లాలో దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ ఫలితం లేదని, లక్షా 81 వేల మంది గ్యాస్ సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకుంటే 95 వేల మంది కి మాత్రమే ఇస్తున్నారని, ఇందుకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పై ఉందని అన్నారు. రైతు భరోసా, రుణ మాఫీ తో పాటు పంటల కు బీమా, 3 లక్షల వడ్డీ లేని రుణం, 24 గంటల విద్యుత్తు, రైతు కూలీలకు రైతు భరోసా, ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామన్న హామీల జాడ లేదని, డిసెంబర్ 9 న సోనియా గాంధీ పుట్టిన రోజున రుణమాఫీ చేస్తామన్నారు. ఆ తర్వాత 15 ఆగస్ట్ అన్నారు అప్పటికీ రుణమాఫీ కాలేదని ఆయన పేర్కొన్నారు. 6.5 లక్షల విద్యా భరోసా కార్డు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీ, నిరుద్యోగులకు భృతి ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. తొలి, మలి దశ ఉద్యమంలో అమరులైన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఒకరికి 25 వేల పెన్షన్ ఇస్తామని చెప్పారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, స్థలం ఇస్తామన్నారు. జానపద కళాకారులకు పెన్షన్ ఏమైందని అన్నారు. పెన్షన్ దారులకు 4 వేలు, దివ్యాంగులకి 6 వేలు ఇస్తామన్నారు. దళిత బస్తీ, దళిత బంధు ను తీసేసి అంబెడ్కర్ అభయ హస్తం కింద ఇస్తామన్న పథకాలు ఏమయ్యాయి అని నిలదీశారు. ఆదివాసీలకు ఆదివాసీ కార్పొరేషన్ కింద 5 వేల కోట్లు కేటాయిస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా దత్తత హామీ మర్చిపోయారని అన్నారు. జాబ్ క్యాలెండర్ కింద సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు కానీ ఇవ్వలేదు అని పేర్కొన్నారు. ప్రజలకు ఇన్ని అబద్ధాలు చెప్పి గద్దెనెక్కారని విమర్శించారు. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్షా 97 వేల మంది దరఖాస్తు చేసుకుంటే 63 వేల మందిని ఎంపిక చేశారు. మిగిలిన వారిని ఎందుకు తీసేశారో అధికారులను, కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పిలుపునిచ్చారు. దరఖాస్తుల పేరిటనే పబ్బం గడుపుతారా.? స్థానిక సంస్థల ఎన్నికల ను దృష్టిలో పెట్టుకునే ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారనీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడిస్తేనే బుద్ధి వస్తుందని అన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపికకు కులగణనను ఏ విధంగా ప్రాతిపదికన తీసుకుంటారన్నారు. ఉపాధి హామీ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లక్షా 47 వేల మందిని రైతు భరోసాకు ఎంపిక చేశారు. గత బి ఆర్ఎస్ హయాంలో లక్షా 60 వేల మందికి ఇచ్చామని అన్నారు. గతంలో అనేక దుష్ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి మొహం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఇందులోనూ నిరుపేద ఆదివాసీలకే తీవ్ర అన్యాయం జరుగుతోందని, కటాఫ్, అంటూ కటీఫ్ అవుతున్న ఈ ప్రభుత్వంకు గునపాటం చెప్పాలని అన్నారు. స్థానిక సంస్థల్లో ఓడిస్తేతప్ప ప్రభుత్వానికి బుద్ధి రాదని అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి 17,500 ఇవ్వాలని, కల్యాణ లక్ష్మీ కిందతులం బంగారం ఇవ్వాలని, ఆడబిడ్డలను మోసం చేసిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, పెందూర్ దేవన్న, బట్టు సతీష్, మార్శెట్టి గోవర్ధన్, కుమ్రారాజు, ఉగ్గే విట్టల్, సంతోష్, దయాకర్, అశోక్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్గఢ్ లో నిర్మూలనా యుద్ధం ఆపాలి

### సీపీఐ (ఎం.ఎల్ ) మాస్ లైన్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 21, (ప్రజా జ్యోతి )*



వరుస ఎన్ కౌంటర్స్ పేరుతో ఛత్తీస్ గడ్ లో ఆదివాసులను, ఉద్యమకారులను నిర్మూలించే యుద్ధం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని, వందల మందిని వేటాడి పట్టుకొని చంపుతున్నారని, ప్రభుత్వాలు ప్రజలపై చేస్తున్న యుద్ధం ఇది ఇకనైనా ఆపాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్ అన్నారు. ఆదివాసులు, విప్లవ ఉద్యమకారులు విదేశీయులు కాదని, దురాక్రమణదారులు కాదని, ఈ దేశ మూలవాసులు, ప్రజల కోసం పోరాడే వారిని, ప్రజల గుండెగొంతుకలు వారని, కార్పొరేట్ వర్గాల వనరుల దోపిడీకి, మోడీ, అమిత్ షా ఫాసిస్టు రాజ్యం ప్రజలను నిర్మూలించడానికి చేస్తున్న ఫాసిస్టు యుద్ధం ఇది అని పేర్కొన్నారు. విప్లవ ఉద్యమకారుల సమస్య ఆర్థిక, రాజకీయ, సామాజిక సమస్య అని, చర్చల ద్వారా నే పరిష్కరించాలి కానీ అసమ్మతి, ఉద్యమాలను నెత్తుటేరుల్లో ముంచడం, నిర్మూలన కు వేల మంది పారా మిలటరీ బలగాలను దింపడం, శత్రు దేశాలపై చేసే విధానం అనుసరించడం దుర్మార్గమైన విధానం అని ఆరోపించారు. ఎన్ కౌంటర్ దాడులను, హత్యా కాండను, మనుషులను వేటాడి చంపడం లాంటి చర్యలు ఆపాలని అన్నారు. రెండు పక్షాలు యుద్ధం చేసుకుంటున్నామన్న విధానం వీడాలని కోరారు. చర్చల ద్వారానే పరిష్కరించాలని, కార్పొరేట్ వర్గాల కోసం కాదు ప్రభుత్వాలు పని చేయాల్సిందని. ప్రజలకు శాంతి, కూడు, గుడ్డ, జీవిత భద్రత కల్పించాలని సూచించారు. ఇటీవల బీజాపూర్, కాంకర్ అలానే నేడు జరిగిన గంగులుర్ ఎన్కౌంటర్ నర మేధాన్ని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఖండిస్తున్నదని అన్నారు. అమరులకు జోహార్లు అర్పిస్తూ, పౌర సమాజం దీనిపై తీవ్ర నిరసన తెలపాలని కోరారు.

## రైతు ఆత్మహత్యలపై బీఆర్ ఎస్ పార్టీ అధ్యయన కమిటీ

### మాజీ మంత్రి జోగు రామన్నకు, కమిటీ సభ్యులుగా అవకాశం

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 21, (ప్రజా జ్యోతి )*

రైతు ఆత్మహత్యలపై బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన అధ్యాయన కమిటీలో ఆదిలాబాద్ కు చెందిన మాజీ మంత్రి జోగు రామన్న కు చోటు కల్పించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కమిటీలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగురామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు ఎంసీ కోటిరెడ్డి, యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ సభ్యులుగా ఉన్నారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 9 మంది సీనియర్ నేతలతో కమిటీ ఏర్పాటు చేశారు. రెండు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ కమిటీ అన్ని జిల్లాల్లో పర్యటించనుంది. పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు, దుర్భర వ్యవసాయరంగ పరిస్థితులపై అధ్యాయనం చేస్తుంది. రెండు వారాల అధ్యాయనం తర్వాత నివేదిక రూపకల్పన చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ మంత్రికి, వ్యవసాయ కమిషన్ కు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కి నివేదిక అందజేస్తారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 9 మందితో కూడిన అధ్యాయన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 9 మంది సభ్యులు గల ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి, క్షేత్రస్థాయి లో నెలకొన్న దుర్భర పరిస్థితులను అధ్యాయనం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్ కు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కి నివేదిక అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాల పాటు విస్తృతంగా పర్యటించిన అనంతరం, రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధాన కారణాలతో పాటు గత ఏడాది వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక రూపుదిద్దుతుందని కేటీఆర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్న, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఏడాది పాలనలో రైతు ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 400 కు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇది ఆందోళనకర పరిస్థితి అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని కూడా దాటకపోవడం, గతంలో అందిన రైతు బంధును ఆపివేయడం, ఇస్తామన్న 15 వేల రూపాయల రైతు భరోసా సైతం రద్దు చేయడం వంటి ముఖ్యమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ కారణంగా రైతులు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్ర వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిందని కేటీ ఆర్ విమర్శించారు.



రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దిక్కులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలన్న ఉద్దేశంతో ఈ అధ్యాయన కమిటీని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. 10 సంవత్సరాల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పని చేసిన బీఆర్ఎస్, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ప్రయత్నిస్తుందని అన్నారు. విస్తృత అధ్యాయనం అనంతరం, పార్టీ తరఫున రూపొందించే నివేదికను ప్రభుత్వానికి అందజేసి, రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతు సమస్యలపై, వారికి ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

## మహిళ ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ అందజేత



నిర్మల్ అర్బన్ జనవరి 21 (ప్రజాజ్యోతి)

నిర్మల్ జిల్లా కేంద్రంలో పురుషులతో సమానంగా ఆటోలు నడుపుతూ తమ కుటుంబ భారం వెల్లదీస్తున్న మహిళలకు నిర్మల్ జిల్లా ఆర్టీ అధికారులు మంగళవారం డ్రైవింగ్ లైసెన్స్ అందజేశారు. జిల్లా కేంద్రంలో కాశవ్వ, మంజుల గత కొన్ని నెలలుగా ఆటో నడుపుతూ మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆర్డీవో దుర్గ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఆర్టిఏ అధికారులు ఎంవిఐ మహేందర్, ఏఎంవిఐ మూర్తుజా అలీ, తదితరులు ఉన్నారు.

## గ్రామ సభలో లబ్ధిదారుల ఆందోళన

### అధికారులను నిలదీసిన మండల ప్రజలు, హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం, ప్రజా పాలనలో మండిపడ్డ జనం



బజార్హత్నూర్, ప్రజా జ్యోతి, 21 జనవరి

బజార్ హత్నూర్ కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు లబ్దిదారుల జాబితాలో తమ పేర్లు లేవని ఆశావాహులు అధికారులను నిలదీశారు. దింతో మళ్ళీ దరఖాస్తు చేసుకోవలనీ తెలపడంతో ప్రజాపాలనలో ఇంతకుముందే దరఖాస్తు ఇచ్చినమని,డాటా మొత్తం అధికారుల వద్ద ఉన్నప్పటికీ మళ్ళీ దరఖాస్తు చేసుకోవడం ఏమిటని ప్రజలను పిచ్చోళ్లను చేస్తున్నారని ప్రజలు ఆందోళనకు దిగారు. పోలీసులు వచ్చి ప్రజలను మెప్పించడంతో గొడవ సద్దుమానిగింది... ప్రజలను మభ్య పెట్టి కాలం గడుపుతున్న ఇందిరమ్మ రాజ్యం ఇదేనా ముమ్మాటికి ప్రజా పాలన కాదు దరఖాస్తుల పాలన అని మళ్లీ తేలిపోయింది ప్రజలకు పతాకాలు అందించలేకనే దరఖాస్తుల పేరుతో పక్కదోవ పట్టిస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, దీంతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు ఇప్పటికీ ప్రజా పాలనలో దరఖాస్తులు ఇచ్చామని మళ్లీ దరఖాస్తు చేసుకోమనడం,అంటే కూలి నాలి చేసేవాళ్లు,రైతులు వ్యవసాయ పనులు వదిలేసి ప్రభుత్వాల చుట్టూ తిరగల ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నస్పూర్ మున్సిపాలిటీ 6వ వార్డులో ప్రజా పాలన

నస్పూర్, జనవరి 21 (ప్రజాజ్యోతి):

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశానుసరం నస్పూర్ మున్సిపల్ 6 వార్డ్ లోని మండల పరిషత్ స్కూల్లో మంగళవారం ఏర్పాటు చేసిన వార్డు ప్రజా పాలన సభ కార్యక్రమంలో కమిషనర్ చిట్యాల సత్తిష్, డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్ పూదరి కుమార్ ఆధ్వర్యంలో ప్రజా పాలనలో భాగంగా గతంలో రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారికి వార్డు లో కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన వారి వివరాలు పరిశీలిస్తూ..కొత్తగా దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోనివారు మంగళవారం 21 నుండి శుక్రవారం 24 తేదీ వరకు స్వేకరించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది వార్డు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్ జనవరి 21 (ప్రజాజ్యోతి)



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లపై ప్రమాదకర మలుపులు, బ్రేక్ డౌన్ ప్రాంతాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ సరైన స్థితిలో పని చేస్తున్నాయో లేదో పరిశీలించాలన్నారు. ప్రధాన రహదారుల వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అధిక వేగంతో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను సూచించడానికి బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలు, కాలేజీల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్ జనవరి 21 (ప్రజాజ్యోతి)




గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల వారిగా చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పరేడ్ నిర్వహణకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని స్వాతంత్ర సమర యోధులను,ప్రముఖులను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించాలన్నారు. పలు శాఖల ఆధ్వర్యంలో శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమం జరుగుతున్నంత సేపు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సభా వేదిక సమీపంలో అంబులెన్స్, అత్యవసర మందులు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు, అధికారులకు,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పి ఉపేంద్రా రెడ్డి, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ మున్సిపాలిటీ 3వ వార్డు లో ప్రజా పాలన సభ

నస్పూర్, జనవరి 21 (ప్రజాజ్యోతి):




తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ప్రజా పాలన (గ్రామ) సభలు నస్పూర్ మున్సిపాలిటీ 3వ వార్డు కృష్ణ కాలనీ లో ప్రజా పాలన వార్డు సభ నిర్వహించడం జరిగింది. కొత్త రేషన్ కార్డ్ వచ్చినవారికి సర్వే చేయడం జరిగింది. కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారి లిస్ట్ వివరించి చెప్పడం జరిగింది. రేషన్ కార్డులు లేనివారి కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. రేషన్ కార్డులో కొత్తగా పేర్లను చేర్చడం గురించి సమాచారం తెలియజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు, రైతుబంధు సమాచారం గురించి మున్సిపల్ నుంచి వార్డు ఆఫీసర్, ఎమ్మార్వో ఆఫీస్ నుంచి అధికారులు మూడు రోజులు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించబడును. అని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. నస్పుర్ డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వరరావు, మున్సిపాలిటీ కమిషనర్ సత్తిష్, మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, నస్పుర్ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ పంబ్బల గంగ ఎర్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడెపు శ్యామల, చిందం మల్లేష్, ఎండి రహీం, రాగిడి రాజు, ఎస్ సుజాత, రహీం పాషా, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తీరు మారని జిన్నింగ్ మిల్స్

### పత్తి అమ్ముకునేందుకు రైతన్న పాట్లు

### వ్యవసాయ శాఖ అధికారితో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతకం ఉంటేనే కొనుగోళ్ళు...

### దళారుల కొమ్ము కాస్తున్న సీసీఐ అధికారులు జిన్నింగ్ మిల్ యజమానులు





బెల్లంపల్లి, జనవరి 21(ప్రజాజ్యోతి)

పత్తి అమ్ముకునేందుకు రైతన్న పాట్లు పడుతున్నాడు తాండూర్ మండలం రేపల్లివాడ పత్తి మిల్లు వద్ద రైతులను మిల్లు యజమానులు ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని మంగళవారం రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనలు తెలిపారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సీసీఐ ద్వారా మద్దతు ధర వస్తుందని వెళ్తే దళారులతో కుమ్మక్కాయి ఇష్టారాజ్యంగా నిబంధనలు మారుస్తూ ఇబ్బంది పెడుతున్నారని ఒక్కరైతు దగ్గర 40 క్వింటలకన్న ఎక్కువ కొనమని అది కూడ వ్యవసాయ అధికారి సంతకముతో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ఐ సంతకం ఉంటేనే కొంటామని పత్తి అమ్ముకోవడానికి అద్దెకు వాహనాలు తీసుకొని వెలితే పత్తి కొనకుండా తమ వాహనాలను ఒక్కటి రెండు రోజులు పక్కన పెట్టేసి దళారుల వాహనాలను ముందుకు పంపి ఒక్కొక్కరికి రోజు రెండు ట్రిప్పుల అవకాశం ఇస్తున్నట్లు రైతులు బాధపడుతున్నారు ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నామని సంబంధిత అధికారులకు చెబుదామంటే ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఫోన్ కాల్స్ కూడా లేపడం లేదని చెప్పారు జిన్నింగ్ మిల్లు యజమాని నిలదీయగా మా ఇష్టం మాకు సంబంధించిన వాహనాలకు ముందు అనుమతిస్తాం. అవి అయిపోయాయ వేరేవారికి అవకాశం ఇస్తాం అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని వాపోతున్నారు.

# పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితా

**– మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



*నస్పూర్, జనవరి 21 (ప్రజాజ్యోతి):*

ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్క రికి అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి పారదర్శకమైన లబ్దిదారుల జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళ వారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల శ్రీరాంపూర్ కాలనీ 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లులేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నవారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ–సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, వార్డుసభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే–అవుట్లు, రైల్వే, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి, అర్హత మేరకు అర్హులైన లబ్దిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామసభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బూత్ లో రాజ్యాంగా గౌరవం దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**– బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**




*మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 21 (ప్రజాజ్యోతి):*

భారత దేశం 75 సంవత్సరాల గణతంత్ర దినోత్సవం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి బూత్ స్థాయిలో "రాజ్యాంగ గౌరవ దినోత్సవం" కార్యక్రమం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జనవరి 22, 23 తేదీల్లో ఎస్సీ, ఎస్టీ ప్రజలతో సమావేశం నిర్వహించాలి, 24, 25 తేదీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో రాజ్యాంగం పట్ల బీజేపీ నిబద్దతను యువతలో ప్రచారం, 26వ తేదీన గణతంత్ర దినోత్సవం ప్రతి బూత్ లో ఘనంగా నిర్వహించాలి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజనీష్ జైన్, పట్టి వెంకటకృష్ణ, దుర్గం అశోక్, ఆరుముళ్ల పోషం, నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, తుల ఆంజనేయులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ మదర్స్ డే సందర్భంగా సాయి భోజన్

**బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ**

*బెల్లంపల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి)*




మంచిర్యాల జిల్లా ; బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎన్నో అనుభవాలు చూసి పిల్లల కోసం ప్రాణాలు పణంగా పెట్టి కుటుంబ వ్యవస్థను పటిష్టం చేసి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచే అమ్మమ్మ నాన్నమ్మల స్మరణలో గ్రాండ్ మదర్స్ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు గుండారపు చక్రపాణి లలిత, వేణు వంక సుమన్ శ్రీవిద్య కోలా గోపాలం సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మూలాలను మరచిపోవద్దు మన ముందు తరం, ఆ ముందు తరాలను వృద్ధి చేసి భవిష్యత్తుకు నాంది పలికే గ్రాండ్ మదర్స్ ను మరచిపోవద్దని బాయిజమ్మ సాయి సేవ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. మన సృష్టికి అభివృద్ధికి మూలమైన వారిని సర్వదా ఆదరించాలని వారు చూపిన బాటలో నడవాలని ఆకాంక్షించారు. అన్నదానం చేద్దాం ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్య వేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, జేరిపోతుల చంద్రకళ సేవకులు, కాడపాక మహేందర్, రమేష్, ఆరేపల్లి కుమార్, ఎస్ డి జిలాని పోతరాజుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన జిఎం దేవేందర్



*మందమర్రి జనవరి 21 (ప్రజాజ్యోతి ):*

మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం వేదికగా మంగళవారం ఏరియా జిఎం జి.దేవేందర్ చేతుల మీదుగా గిరిజన ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఉత్పత్తి, ఉత్పదకతకు పాటుపడాలని అన్నారు. భద్రతతో కూడిన ఉత్పత్తికై కార్మికులు సహకరించాలని కంపెనీ విధించిన లక్ష్యసాధన కొరకు కృషి చేయాలని అన్నారు. తధానంతరం ఎస్టీ ఎంప్లాయిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ పంతుల మాట్లాడుతూ ఎస్టీ ఉద్యోగులు అందరూ సమిష్టిగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ భూక్యా రాందాస్, ఏరియా లైజనింగ్ ఆఫీసర్ బాబు జాదవ్, మందమరి ఏరియా ఎస్టీ ఎంప్లాయిస్ అధ్యక్షులు తారా సింగ్, ఉపాధ్యక్షులు భూక్యా పరశురాం, రాంబాబు, ఉద్యోగులు బోడ కాసిం, శ్రీను, దేవిలాల్, అజ్మీరా రెడ్డి, అజ్మీర శంకర్, బాణావత్ జామ్లా తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలకు అభినందన సభ

**– బీసీ ఉద్యమంలో మహిళలు భాగస్వామ్యం కావాలి**

**– మంచిర్యాల బీసీ జేఏసీ నాయకుడు వడ్డేపల్లి మనోహర్**

*మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 21 (ప్రజాజ్యోతి)*



సావిత్రిబాయి పూలే అభినందన సభలో బీసీ నాయకుల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల జిల్లా శ్రీహర్ష డిగ్రీ కాలేజీలో 2025 సంవత్సరానికి గాను సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలైన ఆడెపు శ్యా మల, అలేఖ్య, లను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా నాయకులైన వడ్డేపల్లి మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న బీసీ నాయకులు మాట్లాడుతూ.. బీసీ ఉద్యమంలో మహిళల పాత్ర ఉండాలని, చట్టసభలలో మహిళల రిజర్వేషన్ కూడా సాధించాలని, సమాజంలో సగభాగమైన స్త్రీలను కూడా సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో ఎదగనీయాలని, కేంద్ర ప్రభుత్వము తీసుకోవస్తున్న చట్టసభల్లో మహిళ బిల్లులో కూడా బీసీ మహిళల శాతం ఎంతో తేల్చాల్సిన అవసరం ఉన్నదని, దేశవ్యాప్త కుల జనగణలో, బీసీలకు అన్యాయం చేస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని, బీసీలలో ఆత్మగౌరవం కాపాడడం కోసం చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ చేయాలని బీసీ రాజ్యాధికారం కోసం జరుగుతున్న ఉద్యమంలో మహిళలు కూడా కలిసి రావాలని, న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న, సమాజంలో మహిళలకు జరుగుతు న్న అన్యాయాల పైన పోరాటం చేస్తు, ఉస్మానియా యూనివర్సిటీలో బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాల పైన పోరాటం చేసిన అడ్వకేట్ అలేఖ్య కి అవార్డు రావడం చాలా సంతోషదాయకమని, అదేవిధంగా రాజకీయరంగంలో, సామాజిక కార్యకర్తగా సేవారంగంలో 2014 బీసీ ఉద్యమ నాయకురాలుగా బీసీ ఉద్యమంలో మంచి ప్రతిభ కనపరిచి ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన ఆడేపు శ్యామల కి ఈ అవార్డు రావడం సంతోషదాయకం అని పలువురు వక్తలు అన్నారు. ఈ స్ఫూర్తి తోనే సమాజంలో మహిళలు ఎదిగి బీసీ ఉద్యమంలో కదిలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆడెపు శ్యామల మాట్లాడుతూ బీసీ మహిళగా బీసీలకు, బీసీ మహిళలకు రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి నా సర్వశక్తుల కృషి చేస్తానని బీసీల అభివృద్ధియే నా ధ్యేయం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డాక్టర్ రఘునందన్, సీనియర్ అడ్వకేట్ బీసీ సీనియర్ నాయకులు కర్రే లచ్చన్న మాజీ మార్కెటింగ్ చైర్మన్, పల్లె భూమేష్ గౌడ సంఘం నాయకులు, రాజేశ్వరం గౌడ్ బీసీ జేఏసీ నాయకులు, గుమ్మల శ్రీనివాసు, గజ్జెల్లి వెంకటయ్య, వివిధ రంగంలో ఉన్న బీసీ నాయకులు అడ్వకేట్ నటేశ్వర్ గోపతి లక్ష్మణ్, వేముల మల్లేష్, ఎండి లతీఫ్, పెద్దల చంద్రకాంత్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ఇందల్ రాథోడ్, ఓయూ జేఏసీ నాయకులు చర్ల వంశీ, రాళ్ల బండి రాజన్న, రామగిరి రాజన్న చారి, మెండ మల్లేష్ యాదవ్, బండి రాజలింగు, rr నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు

*మందమర్రి, జనవరి 21 (ప్రజాజ్యోతి ):*



మందమర్రి పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అక్బర్ పాషా ఆదివారం ఉదయం నుండి కనిపించకపోవడంతో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. అక్బర్ భార్య మహమ్మద్ అస్మా మంగళవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజశేఖర్ తెలిపారు. వ్యక్తి గురించి ఆచూకీ తెలిసినవారు పేర్కొన్న 8712656570 నెంబర్ కి సమాచారం అందించాలని కోరారు.

# బుద్ధుని మార్గంతోనే ప్రపంచ శాంతి : భారతీయ బిక్షు సంఘ్ ప్రధాన కార్యదర్శి బదంతే బౌద్ధ బిక్ష దమ్మ సారధి





**వాంకిడి, జనవరి 21 (ప్రజాజ్యోతి )**

వాంకిడి మండల కేంద్రంలోని బుద్ధుని మార్గంతోనే ఆధునిక ప్రపంచంలో ప్రతి ఇంట శాంతి నెలకొంటుందని, ప్రతి మనిషి బుద్ధుడి ప్రవచనాలను పాటించాలని భారతీయ భిక్షు సంఘ్ ప్రధాన కార్యదర్శి దమ్మ సారధి (నాగపూర్ )అన్నారు.మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని జైత్వాన్ బుద్ధ విహార్లో ఏర్పాటు చేసిన ప్రవచన కార్యక్రమంలో పేర్కొన్నారు.బుద్ధుని ప్రేరణ తోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వరల్డ్ నాలెడ్జ్ ఆఫ్ సింబల్ అయ్యారని, ఈ విషయాన్ని కొలంబో యూనివర్సిటీ ప్రకటించిందని ఆయన పేరుగున్నారు. ఇదంతా బుద్ధుని బోధనలు , బుద్ధుని ప్రవచనలు, బుద్ధుడు చూపించిన మార్గముబాబాసాహెబ్ అంబేద్కర్ను అంతటి మహాను భావుడుగా తీర్చి దిద్దాయని ,అలాగే ప్రతి మనిషి బుద్ధుడి యొక్క బోధనలను జీతంలో భాగం చేసుకోవాలని,శాంతి మార ్గాన్ని అనుసరించవలసిన అవసరం ఆధునిక సమాజానికి ఉందని ఆయన పేర్కొన్నారు.అనంతరం నాగపూర్ పట్టణానికి చెందిన భాంతే రాహుల్ మాట్లడుతూ సమాజంలో మూడ నమ్మకాలు మనల్ని విజ్ఞానం వైపుకు వెళ్లకుండా అడ్డుకొంటున్నాయని అన్నారు.

**జిల్లా శ్రామినర్ బుద్ధ దీక్ష శిబిర్నీ విజయవంతం చేయండి**

వాంకిడి మండలకేంద్రంలో నీ జేత్వాన్ విద్ద విహార్ లో మార్చి 1 నుండి 10 వరకు నిర్వహించే జిల్లా స్ధాయి శ్రామినర్ బుద్ధ దీక్ష శిబిరాన్ని జిల్లా ప్రజలు స్వేచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భారతీయ భిక్షు సంఘ్ ప్రధాన కార్యదర్శి బదంతే బౌద్ధ బిక్షు దమసారథి, నాగపూర్ పట్టణానికి చెందిన బంతే బౌద్ధ బిక్షు రాహుల్ లు పిలుపు ఇచ్చారు.మంగళవారం వాంకిడి కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన ప్రవచనం కార్యక్రమంలో వారు పై విషయాన్ని ప్రకటించారు. వాంకిడిలో నిర్వహించే పది రోజుల బౌద్ధ ధర్మ దీక్ష శిబిరం ప్రతి మనిషిలో మార్పుని తీసుకు వస్తుందని ఇందులో భాగస్వాములై తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని వారు పిలుపునిచ్చారు.

**బౌద్ధ గురులకు ఘన సన్మానం**

వాంకిడి మండలంలోని జేత్వాన్ బుద్ధ విహార్ కు మంగళవారం విచ్చేసిన భారతీయ బౌద్ధ బీక్షు సంఘ్ ప్రధాన కార్యదర్శి బదంతే ధర్మ సారధి భంతె, మహారాష్ట్ర లోని నాగపూర్ పట్టణానికి చెందిన బౌద్ధ గురు రాహుల్ భంతెలను భారతీయ బౌద్ధ మహా సభ,అంబేద్కర్ సంఘం,సిద్దార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,పూలే అంబేద్కర్ బుద్ధ భూమి ట్రస్ట్ అధ్యక్షులు విజయ్ ఉప్రే, కార్యదర్శి విలాస్ కోబ్రాగడే, సమతా సైనిక్ దళ్ ఇంచార్జ్ సందీప్ దుర్గం, సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు మహేష్ ,అంబేద్కర్ సంఘం నాయకులు రోషన్ ఉప్రే, రాజేశ్వర్, రమేష్ ,చంద్రమణి, విట్టల్, నూతన్ ,జాడే రమేష్, దుర్గం చింటూ, మహేందర్, దుర్గం ప్రశాంత్, సెల్వట్కర్ భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులను అభినందించిన జిఎం దేవేందర్



**మందమర్రి, జనవరి 21 (ప్రజాజ్యోతి ):**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ పాల్గొన్నారు. కలకత్తా రాష్ట్రంలోని అసన్ సోల్ లో ఇటీవల జరిగిన కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో మందమర్రి ఏరియా కార్మికులు మొదటి సారి ఆర్కెస్ట్రా విభాగంలో సింగరేణి కళాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్న సందర్భంగా మంగళవారం ఏరియా జి.ఎం జి.దేవేందర్ కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఆసిఫ్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఆర్కెస్ట్రా టీం కెప్టెన్ డేవిడ్ సన్, హేమంత్, ప్రభాకర్, సుదర్శన్, రాజేశ్వరరావు, అనిల్, సురేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణ కాలనీ 4వ వార్డ్ లో ప్రజా పాలన సభ



**నస్పూర్, జనవరి 21 (ప్రజాజ్యోతి ):**

నస్పూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు కృష్ణకాలనీ లో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం మేరకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అదేసాలనుసరం కృష్ణ కాలనీ లోని పి హెచ్ సి సెంటర్ (ఉప కార్యాలయం ) వద్ద వార్డు సభ నిర్వహించడం జరిగినది ఇట్టి వార్డు సభలో కుల గణన కార్యక్రమంలో వచ్చిన రేషన్ కార్డుల పరిశీలన జరిపి వారి వారి పేర్లను సభలో వినిపించడం జరిగినది. కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు తీసుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చేసిన నస్పూర్ మున్సిపల్ కమిషనర్ చిట్యాల సత్తిష్, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరరావు, వ్యవసాయ అధికారులు, వార్డు కౌన్సిలర్ బెడికే లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు ఎండి నాసర్, వార్డు ఆఫీసర్ వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు చంద్రయ్య, వార్డు మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగినది. ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోగలరని వారు అన్నారు.

# కుక్క యజమాని పై కేసు నమోదు



**మందమర్రి, జనవరి 21 (ప్రజాజ్యోతి ):**

మందమర్రి పెంపుడు కుక్కను నిర్లక్ష్యంగా వదిలేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన ఘటన మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మొదటి జోన్ ఏరియాకు చెందిన బైరాజు పాపయ్య అనే బాటసారి తన ఇంటి నుండి వెళ్తుండగా అదే బస్తీకి చెంది న తాటికొండ బెంజిమన్ అనే వ్యక్తకి చెందిన పెంపుడు కుక్కను నిర్లక్ష్యంగా వదిలివేసినట్లు తెలిపారు. అటువైపుగా వెళ్తున్న బైరాజు పాపయ్యను తీవ్రంగా కరిచినట్లు తెలిపారు. పాపయ్య కుమారుడు బైరాజు మధుకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం డొడ్డీగూడ

**వాంకిడి, జనవరి 21 (ప్రజా జ్యోతి )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని డొ డ్డీగూడ మంగళ వారం తేదీ 21.01 2025. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు గురించి ఈ రోజు వాంకిడి మండలంలో నీ డొడ్డీగూడ గ్రామపంచాయతీ గ్రామ సభలోని విషయాలపై వివరించడం జరిగింది. ఈ అంశాలన్నింటినీ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ స్ధానిక ఎం పి ఓ జావీద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఏ ఓ వెంకటేష్, అంగన్వాడి టీచర్స్ శంకరమ్మ, రేవతి, గ్రామ వార్డు మెంబర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ బాజీరావు, కరోబారి ఉమేష్, కామటి ఉమాజీ గ్రామపంచాయతీ లోని పోలీస్ సహకారం కూడా అందాయి దొడ్డిగూడ ఎనాగోంది రెండు గ్రామాల పటేల్ గ్రామస్తులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తాండూర్ లో క్రీడా మైదానం కోసం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కి వినతి పత్రం



**బెల్లంపల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి )**

మంచిర్యాల జిల్లా ; బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లోని క్రీడాకారులకి ఆడుకోవడానికి క్రీడా మైదానం లేకపోవడం తో క్రీడాకారులు ఇబ్బంది కి గురవుతున్నారు మండలం లో ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే దాదాపు 500 పైగా నిరుద్యోగులు (పోలీస్ ఉద్యోగం కేంద్ర బలగలా ఉద్యోగాలు )పరుగు పందెం లాంగ్ జంప్ హైజంప్ నేర్చుకోవడానికి సరైన మైదానం లేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి తాండూర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ ఖాళీ స్థలం లో క్రీడా మైదాం ఏర్పాటు చేయాలి అని బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ కి 100 మంది యువకులతో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ,ఈ కార్యక్రమం లో తాండూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టెం విష్ణుకళ్యాణ్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి జుబైర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోచంపల్లి హరీష్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శివకృష్ణ శంకర్ గౌడ్ రఘు సింగరావ్ రఘు ముస్కాన్ సాగర్ దుర్గం మహేందర్ పెద్ది మహేష్ ఆగిడి సంతోష్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తన్వీర్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి అరుణ్ తాండూరు టౌన్ ప్రెసిడెంట్ శ్రీధర్ కోరాళ్ల శంకర్ యువకులు నాగరాజు నజీమ్ బషీర్ సాయి సాదిక్ రాజు మరియు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

